## ఆదాయం పన్ను విభాగం

సమర్పిస్తోంది

# మోటూ పత్లు మరియు పాన్ కార్డ్ కథ





నా పేరు టెక్సా, నా పేరు టెక్సా,
మన దేశంలోని  ప్రజలందరికి శుభాకాంక్షలు.
ఆదాయం పన్నుకి సంబంధించిన ప్రతిది నేను హృదయపూర్వకంగా చెబుతాను.
సకాలంలో మీ పన్ను చెల్లించండి మరియు మన స్నేహం ఆరంభమవుతుంది.





మోటూ పత్లు మరియు పాన్ కార్డ్ కథ
ఆదాయం పన్ను డైరక్టరేట్ (పీఆర్, పీ&పి), మయూర్ భవస్,
న్యూ ఢిల్లీ చే రూపొందించబడింది
బ్యాంక్ ఆఫ్ ఫుర్ఫురి నగర్
ఎంబసీ
బుహుహు.. ఇది నిజంగా వింతగా ఉంది.. నాకు బ్యాంక్ అకౌంట్ తెరవడానికి ఒక్క బ్యాంక్ కూడా సిద్ధంగా లేదు.
నాకు వీసా కుడా రావట్లేదు బుహుహు
ప్రతి చోటా నా పాన్ కార్డ్ కోసం అడుగుతున్నారు.
మరియు నా మూడేళ్ల ఆదాయం పన్ను రిటర్న్స్ (ఐటీఆర్) అడుగుతున్నారు.


నేను పోస్ట్ కార్డ్, రేషన్ కార్డ్ గురించి విన్నాను, కానీ ఈ పాన్ కార్డ్ అంటే ఏమిటి, పత్లూ?
నాకు ఎలా తెలుస్తుంది? నా సింగపూర్ కల నెరవేరలేదని నేను ఇప్పటికే విచారంగా ఉన్నాను, నా మనస్సు గాయపడింది.. బుహుహు..



టెక్సా మీ సందేహాలు అన్నింటికీ జవాబులు చెబుతుంది.
మీరు వచ్చినందుకు టెక్సా కు నిజంగా ఎంతో సంతోషంగా ఉంది.
నువ్వు మా సమస్యల్ని పరిష్కరించగలిగితే, అప్పుడు మాత్రమే మేము నిన్ను నిజమైన ఏఐగా (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) గుర్తిస్తాము.


అనగా మన మోటూ పత్లూ నిజంగా నిరాశకు గురయ్యారని అర్థం.. & నేను వారికి పరిష్కారం ఇవ్వాలి.
మీకు సమస్య ఏమిటో నాకు చెప్పండి?
పాన్ కార్డ్ అంటే ఏమిటి? దీని గురించి బ్యాంక్ సిబ్బంది అడుగుతున్నారు.


పాన్ అంటే పర్మనెంట్ అకౌంట్ నంబర్. ఇది మీ నిజమైన గుర్తింపు.
కానీ నేను మోటూ, అతను పత్లూ. ఇది మా నిజమైన గుర్తింపు కాదా, టెక్నో?


చూడండి, ప్రపంచంలో 'మోటూ' పేరుతో చాలా మంది ఉంటారు, అవును కదా? కాబట్టి, నిన్ను ఏ విధంగా గుర్తించగలరు?
ఓహ్! నేను ఆ సంగతి గ్రహించలేదు.. నాకు ఒక ప్రత్యేకమైన గుర్తింపుగా ఏది ఉంటుంది, టెక్సా?
అది నీ పాన్ , అది ప్రతి ఒక్కరికి వేరువేరుగా ఉంటుంది. నీ ఆదాయం మరియు పన్నుకు సంబంధించిన అన్ని విషయాల్ని నిర్వహించడానికి ఆదాయం పన్ను విభాగం మరియు నీ బ్యాంక్ ఈ పాన్ ఉపయోగిస్తాయి.
కానీ దాని వలన కలిగే ప్రయోజనాలు ఏమిటి?
మనకు పాన్ కార్డ్ ఎందుకు అవసరం? మనకు అది ఏ విధంగా ఉపయోగపడుతుంది?


పాన్ కార్డ్ లేకుండా నువ్వు కొత్త బ్యాంక్ ఖాతా తెరవలేవు. నువ్వు ఏదైనా ఆస్థి, ఇల్లు లేదా కారు కొనుగోలు చేయలేవు లేదా అమ్మలేవు..
ఓహ్! అందుకే బ్యాంక్ సిబ్బంది నా బ్యాంక్ అకౌంట్ ని తెరవలేదు!!!
ఖచ్చితంగా! మీరు మీ ఆదాయం పన్ను రిటర్న్ దాఖలు చేసే సమయంలో, ఈ నంబర్ మీ గుర్తింపుగా పని చేస్తుంది. మీరు ఎప్పుడైనా ఏదైనా ఆస్థి, వాహనం, జ్యువెలరీ మొదలైనవి కొనుగోలు చేసినప్పుడు లేదా ఏదైనా బ్యాంక్ లావాదేవీ చేసినప్పుడు, ఈ నంబర్ ద్వారా మాత్రమే ఆదాయం పన్ను విభాగానికి మీ సమాచారం గురించి తెలియచేయబడుతుంది . ఎందుకంటే ఈ నంబర్ మీ కోసం ప్రత్యేకంగా ఉంటుంది
ఆధార్ కార్డ్ కూడా దీని వలే ఉంటుంది. మరి ఈ రెండిటి మధ్య ఉన్న తేడా ఏమిటి?


ఆధార్ మీ యొక్క విలక్షణ గుర్తింపు నంబర్ మరియు పాన్ అనేది ఆదాయం పన్ను విభాగానికి సంబంధించిన ప్రత్యేకమైన నంబర్. రెండూ తప్పనిసరి మరియు తమదైన సొంత ప్రాధాన్యతని కలిగి ఉన్నాయి.
బాగుంది. కానీ ఈ ఆదాయం పన్ను రిటర్న్ అంటే ఏమిటి?
దీని కారణంగానే నాకు వీసా మంజూరు కాలేదు... బుహుహుహు
ప్రతి ఏడాది మీరు సంపాదించిన ఆదాయం పై పన్నులు చెల్లించబడతాయి.
మన ఆదాయం మరియు వ్యయం గురించి ప్రభుత్వానికి ఏ విధంగా తెలుస్తుంది?
సాంకేతికత ఇప్పుడు అభివృద్ధి చెందింది. ఏదైనా బ్యాంకింగ్ లక్ష్యం, షాపింగ్, ఏదైనా ఆస్థి క్రయ, విక్రయాలు కోసం మీరు పాన్ కార్డ్ ని ఉపయోగించినప్పుడల్లా, ప్రతి వివరం ఆదాయం పన్ను విభాగానికి నేరుగా వెళ్తుంది. కాబట్టి ఒక విధంగా, వారు మీ అన్ని లావాదేవీల్ని గమనిస్తూ ఉంటారు.
హుమ్మ్మ.. మరి మనం ఆదాయం పన్ను రిటర్న్ ఎందుకు దాఖలు చేయాలి?


నా ప్రియమైన స్నేహితులారా, కేవలం ఆదాయం పన్ను రిటర్న్ దాఖలు చేయడం ద్వారా మాత్రమే, మీ ఆదాయం పై మీరు పన్ను చెల్లించదగిన ఖచ్చితమైన మొత్తం గురించి తెలుసుకోగలుగుతారు.
బ్యాంక్ వసూలు చేసే టీడీఎస్ అంటే ఏమిటి?
మీ ఆదాయం పన్ను రిటర్న్ లో, ప్రతిది స్పష్టంగా ఉంటుంది. కాబట్టి గందరగోళం ఉండదు. ఇది మీ పన్ను వసూలు చేయదగిన ఆదాయం మరియు చెల్లించిన పన్నుల్ని చూపిస్తుంది.
అనగా మీరు సకాలంలో మీ ఆదాయం పన్ను రిటర్న్ దాఖలు చేయండి ఒత్తిడిరహితంగా ఉండండి.
ఇది కాకుండా ఇంక ఏమీ చేయనవసరం లేదా?


అవసరం లేదు మోటూ పత్లూ, ఏద్దైనా జరిమానాని నివారించడానికి మీరు సకాలంలో పన్నులు చెల్లించవలసి ఉంది.
అంటే మేము ప్రతి సంవత్సరం ఆదాయం పన్ను రిటర్న్ దాఖలు చేయాలా?
శెభాష్!! మీరు ఇప్పుడు అర్థం చేసుకున్నారు.
అనగా, ఆదాయం పన్ను విభాగం మా సరైన ఆర్థిక వివరాల్ని తెలుసుకోవడానికి మాకు పాన్ కార్డ్ ఉండవలసిన అవసరం ఉంది.
మరియు ఆదాయం పన్ను చెల్లించాలి. అందువలన దేశం గురించి మనం మన బాధ్యతల్ని నెరవేరుస్తాము.
ప్రియమైన టెక్సా, ఇప్పుడు మేము మా పాన్ కార్డ్స్ పొందడంలో సహాయం చేయండ,, అందువలన మేము మా ఆదాయం పన్ను చెల్లించగలము.



సరే! ఇప్పుడు ఇప్పుడు టెక్సా చేసే మ్యాజిక్ చూడండి.
కోష్ మూలో డండాహ్


ఇదిగో అవి! మీ పాన్ కార్డ్స్. దీనితో, మీరు ఇప్పుడు మీ బ్యాంక్ అకౌంట్ ని సులభంగా తీసుకోవచ్చు.
आयकर विभाग INCOME TAX DEPARTMENT भारत सरकार GOVT. OF INDIA
PATLU
15/01/XXXX
PPNCP84XXX
आयकर विभाग INCOME TAX DEPARTMENT भारत सरकार GOVT. OF INDIA
MOTU
27/05/XXXX
MMNCM55XXX
నేను ఆదాయం పన్ను రిటర్న్ దాఖాలు చేయగలను మరియు నా సింగపూర్ వీసా కూడా పొందగలను.


ఎన్నో ధన్యవాదాలు టెక్సా. పాన్ కార్డ్ మరియు ఆదాయం పన్ను గురించి నీ సలహాతో, మేము ఖచ్చితంగా మా జీవితాల్ని సులభం చేసుకున్నాం.
హే! టెక్సా అంటే అద్భుతం!!! చేస్తాడు ఇంద్రజాలం!!! ఆదాయం పన్ను విభాగం గురించి నేను ప్రతి ఒక్కరికి అవగాహన కలిగించాలి, ప్రతి ఒక్కరికి విజ్ఞానం పెంచాలి.
టెక్సా నువ్వు మాతో సింగపూర్ కి రావాలి, మనం అందరం సరదాగా అల్లరి చేయాలి.. హ హ హ ..
సమాప్తం

# చిక్కుముడి

మోటు పత్లు తమ మార్గం కనుగొనడంలో సహాయపడండి.





# బొమ్మకు రంగులు వేయండి







# మరో ఎడిషన్

**మన దేశానికి ఆదాయం పన్నుని మనం నిజాయితీగా ఎందుకు చెల్లించాలి ఈ కామిక్ లో, మనం నేర్చుకుంటాం.**



# 75 Azadi Ka Amrit Mahotsav

